


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం డిసెంబర్ 13 2024 | సంపుటి :0 | సంచిక : 65 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4



# రైతుకు బేడీలు

## వేయాల్సిన అవసరం ఏమొచ్చింది?..

- లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతీనొప్పి వచ్చింది.



- జైలు నుంచి ఆస్పత్రికి తరలిస్తుండగా రైతు హీర్యానాయక్‌కు బేడీలు వేసి తీసుకెళ్లిన ఘటనపై సీఎం రేవంత్ తీవ్రంగా స్పందించారు.
- రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులతో మాట్లాడిన సీఎం.. ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ప్రజాప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారు. హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

ఛాతీనొప్పి రావడంతో రైతు హీర్యానాయక్‌కు మొదట సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. ప్రస్తుతం హీర్యానాయక్ ఆరోగ్యం నిలకడగా ఉందని సంగారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్ తెలిపారు. హార్ట్ బీట్ కొంచెం తక్కువగా ఉందని, గతంలో కూడా గుండె నొప్పి వచ్చిందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు రిఫర్ చేశామని చెప్పారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో రైతుకు చికిత్స అందిస్తున్నారు.

### పోలీసుల తీరుపై కేటీఆర్ ఆగ్రహం

రైతు హీర్యానాయక్‌కు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి జైలు నుంచి ఆసుపత్రికి తరలించడం క్షమార్హం కాదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన వ్యక్తిని బేడీలు వేసి తీసుకురావడం ఏ మేరకు సబబని ప్రశ్నించారు. రైతులను కస్టడీలో చిత్రహింసలు పెట్టారని మేజిస్ట్రేట్ ముందు చెబితే.. కుటుంబ సభ్యులను కూడా కొడతామని బెదిరించారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట వినకపోవడమే వారు చేసిన తప్పా? అని నిలదీశారు.

### అన్నం పెట్టే రైతుకు బేడీలు వేస్తారా?: హరీశ్‌రావు

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బేడీలు వేశారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. రైతు హీర్యానాయక్ ఉగ్రవాదా? దోపిడీ దొంగా? అని ప్రశ్నించారు. రైతుల భూములు ... తిరగబడితే అరెస్టులు చేస్తారని ఆరోపించారు.



## మోహన్‌బాబుపై

### హత్యాయత్నం కేసు నమోదు

- సినీనటుడు మోహన్‌బాబుపై పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

2లో

## హాస్టల్ తనిఖీలపై బండారం బయటపడుతుందని భయమా..? ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి ఫైర్



2లో

తాండూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు సబితారెడ్డి , సత్యవతి రాథోడ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై భైఠాయించి నిరసన తెలియజేశారు.

## లగచర్ల రైతుకు సంకేళ్లు వేయడం పట్ల కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్ : లగచర్ల గిరిజన రైతులకు బేడీలు వేయడం పట్ల బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణమని , రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు.

2లో



## మంత్రివర్గ విస్తరణపై

### నిర్ణయం హైకమాండ్‌దే: భట్టి విక్రమార్క



దిల్లీ: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై హైకమాండే నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు.

“ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు వందశాతం సంతోషంగా ఉంటారనుకోవట్లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుంది. హైడ్రాకు పేద, ధనిక అనే తేడా లేదు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదు” అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

## బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా..

- తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్సీ కవిత



2లో

## రైతు హీర్యానాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..

- దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు
- అనారోగ్యంతో బాధపడుతున్న లగచర్ల రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం హేయమైన చర్య అని మండిపడ్డారు.

2లో



## ఏసీబి కస్టడీకి నిఖేశ్ కుమార్.. నాంపల్లి కార్యాలయానికి తరలింపు

హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన నీటి పారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్‌ను ఏసీబీ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఆయన్ను చంచల్‌గూడ జైలు నుంచి నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఏసీబీ అధికారులు నాలుగు రోజుల పాటు విచారించనున్నారు.



2లో

కరపత్రం తెలుగు దిన పత్రిక
శుక్రవారం డిసెంబర్ 13 2024

# మాదిగల్లారా ఏకంకండి

- ఈనెల 15న మాదిగ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం
- బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్ పిలుపు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ : డిసెంబర్ 12**



మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,తిప్పారపు సంపత్ లు పిలుపునిచ్చారు.
గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మాదిగల హక్కుల సాధనకై మాదిగలను ఏకతాటికి తీసుకు రావడానికి వివిధ రాజకీయ పార్టీలలో, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,ప్రజా సంఘాలలో, కుల సంఘాలలో, పనిచేస్తున్న మాదిగలంతా ఏకం చేయడంలో భాగంగా ఈనెల 15న స్థానిక మధువని గార్డెన్ లో ఉదయం 10:30 రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురై జీవితాలను వెల్లదిస్తున్న మాదిగలంతా ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాదిగల హక్కులు కీలక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ప్రజా సంఘల నాయకులు వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదాన రెండవ సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసిన కమిటీ సభ్యులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 12 .....**






కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటల అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న నిత్య అన్నదానము రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆలయ ట్రస్టీలైన కొండూరు దుర్గ ప్రసాద్ చే కేక్ కట్ చేసి రెండో వార్షికోత్సవం జరుపుకున్నాము ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సహకరించిన దాతలు బొమ్మలగుడి అభివృద్ధి దాతలు విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు భవిష్యత్తులో కూడా మా ఈ నిత్య అన్నదానానికి దాతలు సహకరించాలని ఆ విశ్వేశ్వరుని ప్రార్థించుచున్నాము తదనంతరము దాతలకు మహా అన్నదానం నిర్వహించాము

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు రాజీ చేయదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవచ్చు




- కక్షిదారులు 14.12. 2024 రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవచ్చు
- గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ఆర్.సిరి సౌజన్య జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో 14-12-2024 రోజు జాతీయ లోక్ అదాలత్ ను జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.
క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రెస్ మీట్ లో మాట్లాడిన కోట రవీందర్ రెడ్డి

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 13.**



సెంటనరీ కాలనీ ఐఎన్టీయూసీ ఆఫీస్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆర్జి-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆలోచనలు, తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన పనులు, రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, మహిళల సంక్షేమం కోసం గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విషయాలను వివరించారు, ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ గురించి ప్రభుత్వంతో మాట్లాడిన సందర్భం. ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక మరియు లాభాల గురించి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు, ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద భీమా, స్థానికులకే 80% ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు గురించి, సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించిన ఘనత మన ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, సెంట్రల్ ఆర్గనైజ్ కార్యదర్శి మడ్డి రాజు కుమార్, బ్రాంచ్ కార్యదర్శి నారెడ్ల శ్రీనివాసరావు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ తాళ్ల పెల్లి నారాయణ, పిట్ కార్యదర్శులు జి వెంకటస్వామి, రామిళ్ళ మనోహర్, ఈ సదానందం, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కొలానిల్, వెంకటేష్, పాండు పాల్గొన్నారు

# సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఆర్జీ-3 జి.యం.

**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 12**




నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరిలు ఆర్.మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్...

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 12**




మహా కుంభమేళ పుణ్యక్షేత్రయాత్రకు డిసెంబర్ 12 గురువారం మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ బయలుదేరుతుంది. నేటి నుండి జనవరి 19 నుండి జనవరి 26 వరకు ఏడు రాత్రులు 8 పగలు ఈ యాత్ర ఉంటుంది ప్రారంభ ధర ఏ22635/- వేల రూపాయలు . ఈ ప్రయాణంలో భోజన, వసతి, రవాణా సౌకర్యాలు ఉంటాయి. ప్రయాగ్రాజ్ లో జరిగే త్రివేణి సంఘమ స్నానాలకు సంబంధించి, ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని ఐఆర్సిటిసి టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్ సింగర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పవర్ సింగర్ మాట్లాడారు.
మహా కుంభమేళా ను పురస్కరించుకొని ఐఆర్సిటిసి సికింద్రాబాద్ నుండి భువనగిరి జనగాం మీదుగా మహా కుంభ పుణ్యక్షేత్ర యాత్ర జనవరి 19 వ తేదీన ప్రారంభమవుతుంది ఈ ట్రైన్ 12:00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి సాయంత్రం 04:00 నిమిషాలకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుంటుంది ఈ ప్రయాణం ప్రారంభ ధర 22 వేల నుండి ప్రారంభం అవుతుంది ఈ ప్రయాణంలో వారణాసి కాశి ప్రయాగ్రాజ్ మరియు అయోధ్య దర్శనాలు ఉంటాయి. ఈ యాత్రలో ప్రయాగ్రాజ్ లో నదీ స్నానాలను పురస్కరించుకొని రాత్రి బస ఉంటుంది ఎట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా వాసులందరూ సద్వినియోగపరచుకోగలరని నరేష్ బాబు ఓర్సు మార్కెటింగ్ ఇంచార్జ్ తెలియజేశారు. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్లు 9281030711,లేదా irctctourism.com వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.

- గజ్జెల శ్రీకాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 12....**



ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి అనంతరం విద్యార్థులతో 18 మందితో కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అమలు చేస్తా అని చెప్పి ఇంతవరకు కూడా దానిపైన ఎలాంటి ఊసే లేకుండా పోయింది. కావున ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. జూనియర్ కళాశాల విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు దాదాపు పెండింగ్లో ఉన్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది కావున పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ లు అందజేయాలి అని వారు అన్నారు. లిఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రం చరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్ సభ్యులు చరణ్ పవన్, వినయ్, కలీం, శ్రీహిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగల్లారా ఏకంకండి

- ఈనెల 15న మాదిగ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం
- బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్ పిలుపు

**కరపత్రం హుజురాబాద్ : డిసెంబర్ 12**



మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,తిప్పారపు సంపత్ లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మాదిగల హక్కుల సాధనకై మాదిగలను ఏకతాటికి తీసుకు రావడానికి వివిధ రాజకీయ పార్టీలలో, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,ప్రజా సంఘాలలో, కుల సంఘాలలో, పనిచేస్తున్న మాదిగలంతా ఏకం చేయడంలో భాగంగా ఈనెల 15న స్థానిక మధువని గార్డెన్ లో ఉదయం 10:30 రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురై జీవితాలను వెల్లదిస్తున్న మాదిగలంతా ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాదిగల హక్కులు కీలక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ప్రజా సంఘల నాయకులు వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదాన రెండవ సంవత్సరం పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసిన కమిటీ సభ్యులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 12 .....**





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటల అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న నిత్య అన్నదానము రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆలయ ట్రస్టీలైన కొండూరు దుర్గ ప్రసాద్ చే కేక్ కట్ చేసి రెండో వార్షికోత్సవం జరుపుకున్నాము ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సహకరించిన దాతలు బొమ్మలగుడి అభివృద్ధి దాతలు విచ్చేసి ఈ కార్యక్రమం విజయవంతం చేశారు భవిష్యత్తులో కూడా మా ఈ నిత్య అన్నదానానికి దాతలు సహకరించాలని ఆ విశ్వేశ్వరుని ప్రార్థించుచున్నాము తదనంతరము దాతలకు మహా అన్నదానం నిర్వహించాము

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు రాజీ చేయదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవచ్చు




- కక్షిదారులు 14.12. 2024 రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవచ్చు
- గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ఆర్.సిరి సౌజన్య జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో 14-12-2024 రోజు జాతీయ లోక్ అదాలత్ ను జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రెస్ మీట్ లో మాట్లాడిన కోట రవీందర్ రెడ్డి

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 13.**



సెంటనరీ కాలనీ ఐఎన్టీయూసీ ఆఫీస్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆర్జి-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆలోచనలు, తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక చేసిన పనులు, రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, మహిళల సంక్షేమం కోసం గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, యువకుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న విషయాలను వివరించారు, ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ మీద ఇన్కమ్ ట్యాక్స్ మాఫీ గురించి ప్రభుత్వంతో మాట్లాడిన సందర్భం. ముఖ్యంగా కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా సింగరేణి లో అత్యధిక ఉత్పత్తి, ఉత్పాదక మరియు లాభాల గురించి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు, ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద భీమా, స్థానికులకే 80% ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు గురించి, సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించిన ఘనత మన ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, సెంట్రల్ ఆర్గనైజ్ కార్యదర్శి మడ్డి రాజు కుమార్, బ్రాంచ్ కార్యదర్శి నారెడ్ల శ్రీనివాసరావు, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ తాళ్ల పెల్లి నారాయణ, పిట్ కార్యదర్శులు జి వెంకటస్వామి, రామిళ్ళ మనోహర్, ఈ సదానందం, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కొలానిల్, వెంకటేష్, పాండు పాల్గొన్నారు

# సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: ఆర్జీ-3 జి.యం.

**కరపత్రం రామగిరి ప్రతినిధి డిసెంబర్ 12**






నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరిలు ఆర్.మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్...

**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 12**



మహా కుంభమేళ పుణ్యక్షేత్రయాత్రకు డిసెంబర్ 12 గురువారం మహబూబాబాద్ నుండి మహా కుంభమేళా పుణ్యక్షేత్ర యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ బయలుదేరుతుంది. నేటి నుండి జనవరి 19 నుండి జనవరి 26 వరకు ఏడు రాత్రులు 8 పగలు ఈ యాత్ర ఉంటుంది ప్రారంభ ధర ఏ22635/- వేల రూపాయలు . ఈ ప్రయాణంలో భోజన, వసతి, రవాణా సౌకర్యాలు ఉంటాయి. ప్రయాగ్రాజ్ లో జరిగే త్రివేణి సంఘమ స్నానాలకు సంబంధించి, ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని ఐఆర్సిటిసి టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్ సింగర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పవర్ సింగర్ మాట్లాడారు.

మహా కుంభమేళా ను పురస్కరించుకొని ఐఆర్సిటిసి సికింద్రాబాద్ నుండి భువనగిరి జనగాం మీదుగా మహా కుంభ పుణ్యక్షేత్ర యాత్ర జనవరి 19 వ తేదీన ప్రారంభమవుతుంది ఈ ట్రైన్ 12:00 గంటలకు సికింద్రాబాద్ నుండి బయలుదేరి సాయంత్రం 04:00 నిమిషాలకు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుంటుంది ఈ ప్రయాణం ప్రారంభ ధర 22 వేల నుండి ప్రారంభం అవుతుంది ఈ ప్రయాణంలో వారణాసి కాశి ప్రయాగ్రాజ్ మరియు అయోధ్య దర్శనాలు ఉంటాయి. ఈ యాత్రలో ప్రయాగ్రాజ్ లో నదీ స్నానాలను పురస్కరించుకొని రాత్రి బస ఉంటుంది ఎట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా వాసులందరూ సద్వినియోగపరచుకోగలరని నరేష్ బాబు ఓర్సు మార్కెటింగ్ ఇంచార్జ్ తెలియజేశారు. మరింత సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్లు 9281030711,లేదా irctctourism.com వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.

- గజ్జెల శ్రీకాంత్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 12....**



ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి అనంతరం విద్యార్థులతో 18 మందితో కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అమలు చేస్తా అని చెప్పి ఇంతవరకు కూడా దానిపైన ఎలాంటి ఊసే లేకుండా పోయింది. కావున ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. జూనియర్ కళాశాల విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు దాదాపు పెండింగ్లో ఉన్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది కావున పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ లు అందజేయాలి అని వారు అన్నారు. లిఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రం చరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్ సభ్యులు చరణ్ పవన్, వినయ్, కలీం, శ్రీహిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.